RNI NO .TGTEL/25/A4366

జనం నుంచి వనంలోకి అమ్మవారు




# తెలుగు గళం

సామాన్యుల గుండె చప్పుడు జాతీయ తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
E69 NEWS ,తెలుగు గళం దినపత్రికలో
పని చేయుటకు నియోజకవర్గాలవారీగా
విలేకరులు కావలెను వాట్సాప్ నెం:
9959812941-9949356387

PUBLISHED: TELANGANA సంపుటి : 01 సంచిక :57 ఆదివారం 01 ఫిబ్రవరి 2026 ఎడిటర్: రాయపర్తి భాను ప్రసాద్ పేజీలు: 08 వెల :05/-

## ‘కోతి’ అని సరదాగా పిలిచిన భర్త.. మోడల్ ఆత్మహత్య!




న్యూస్ డెస్క్, 31 జనవరి (తెలుగుగళం న్యూస్): సరదాగా అన్న మాట ఒక ప్రాణాన్ని బలితీసుకుంది. భర్త తనను ‘కోతి’ (బందరియా) అని పిలిచినందుకు మనస్తాపం చెందిన ఒక మోడల్ బలవన్మరణానికి పాల్పడింది. ఈ ఘటన ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నోలోని ఇందిరానగర్ ప్రాంతంలో బుధవారం రాత్రి చోటుచేసుకుంది.

అసలేం జరిగింది?

పోలీసుల కథనం ప్రకారం.. ఆదత్‌గంజ్ ప్రాంతానికి చెందిన తన్నూ సింగ్ అనే యువతికి, రాహుల్ సింగ్ అనే వ్యక్తికి నాలుగేళ్ల క్రితం ప్రేమ వివాహం జరిగింది. తన్నూ సింగ్ మోడలింగ్‌పై మక్కువతో ఆ రంగంలో రాణిస్తోంది. తన అందం, కెరీర్ పట్ల ఆమె ఎంతో శ్రద్ధ వహించేది. జనవరి 28న ఈ దంపతులు సీతాపూర్‌లోని బంధువుల ఇంటికి వెళ్లి తిరిగి వచ్చారు. బుధవారం సాయంత్రం కుటుంబ సభ్యులంతా కలిసి సరదాగా ముచ్చటించుకుంటున్నారు. ఈ క్రమంలో భర్త రాహుల్ సింగ్ తన భార్య తన్నూను చూసి సరదాగా ‘కోతిలా ఉన్నావు’ అని వ్యాఖ్యానించాడు. అందరి ముందు భర్త అలా అనడంతో తన్నూ తీవ్ర అవమానంగా భావించింది.

## సిట్ నోటీసులపై ఏం చేద్దాం..? నేతలు, న్యాయవాదులతో కేసీఆర్ సమాలోచనలు




న్యూస్ డెస్క్, 31 జనవరి (తెలుగుగళం న్యూస్): ఫోన్ ట్యాపింగ్ కేసులో నేడు విచారణకు సిద్ధంగా ఉండాలంటూ సిట్ జారీచేసిన నోటీసులుపై ఎలా ముందుకు వెళ్లాలనే దానిపై బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పార్టీ ముఖ్యనేతలు, న్యాయనిపుణులతో సమాలోచనలు జరుపుతున్నారు. శుక్రవారం నుంచి ఎర్రవల్లిలోనే కేటీఆర్, హరీశ్‌రావు ఉండగా శనివారం ఉదయం నుంచి పార్టీ మాజీ ఎమ్మెల్యేలు, కీలక నేతలు ఫామ్ హౌస్‌కు చేరుకుంటున్నారు.

# మున్సిపల్ ఎన్నికలకు కాంగ్రెస్ స్ట్రాటజీ
# సీఎం రేవంత్ కీలక సూచనలు



- ⇨అమెరికా నుంచే సీఎం రేవంత్ సమీక్ష
- ⇨జూమ్ మీటింగ్‌లో కీలక నేతల పాల్గొనడం
- ⇨90% సీట్లే లక్ష్యంగా కాంగ్రెస్ టార్గెట్
- ⇨రెబల్స్‌పై సీఎం రేవంత్ హెచ్చరికలు
- ⇨టికెట్ రాని నేతలకు భవిష్యత్ హామీ
- ⇨మున్సిపల్ ఎన్నికల కీలక తేదీలు
- ⇨కాంగ్రెస్-బీఆర్ఎస్-బీజేపీ మధ్య త్రిముఖ పోరు

మిగతా 2 లో

న్యూస్ డెస్క్, 31 జనవరి (తెలుగుగళం న్యూస్)

తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో సత్తా చాటాలని అధికార కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో సత్తా చాటిన హస్తం పార్టీ పట్టణపోరులోనూ అదే రిపీట్ చేయాలనుకుంటుంది. ఈ మేరకు వ్యూహాలకు పదునుపెడుతోంది. తాజాగా..మున్సిపల్ ఎన్నికలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికా నుండే సమీక్షా సమావేశం నిర్వహించారు. పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ జూమ్ మీటింగ్ ఏర్పాటు చేయగా అందులో సీఎం రేవంత్ రెడ్డి సైతం పాల్గొన్నారు. ఈ జూమ్ మీటింగ్‌లో జిల్లాల ఇన్ ఛార్జ్ మంత్రులు, రాష్ట్ర కాంగ్రెస్ ఇన్ ఛార్జ్ మీనాక్షి చౌదరి పాల్గొన్నారు.

## కోఠి కాల్పుల ఘటనలో కీలక పరిణామం.. వెలుగులోకి వచ్చిన సీసీ టీవీ ఫుటేజ్




న్యూస్ డెస్క్, 31 జనవరి (తెలుగుగళం న్యూస్): నగర నడిబొడ్డున ఎప్పుడూ రద్దీగా ఉండే కోఠి బ్యాంక్ స్ట్రీట్ ప్రాంతం శనివారం ఉదయం కాల్పులతో ఉలిక్కిపడింది. ఎస్‌బీఐ ప్రధాన కార్యాలయం సమీపంలో పట్టపగలే దోపిడీ దొంగలు బీభత్సం సృష్టించారు. నగదు డిపాజిట్ చేసేందుకు వచ్చిన ఒక వ్యాపారిని లక్ష్యంగా చేసుకుని, కాల్పులు జరిపి రూ. 6 లక్షలతో

## ఢిల్లీకి చేరిన జనసేన ఎమ్మెల్యే అరవ శ్రీధర్ వ్యవహారం




న్యూస్ డెస్క్, 31 జనవరి (తెలుగుగళం న్యూస్): జనసేన ఎమ్మెల్యే అరవ శ్రీధర్ వ్యవహారం ఢిల్లీకి చేరింది. శ్రీధర్ పై ఆరోపణలు చేస్తున్న వీణ ఎన్‌హెచ్‌ఆర్‌సీకి ఫిర్యాదు చేసింది. శ్రీధర్ పై న్యాయవాది అజాద్ కేసు నమోదు చేయగా, ఈ ఇష్యూను జాతీయ మానవ హక్కుల కమిషన్ విచారణకు స్వీకరించింది. ఇప్పటికే అరవ శ్రీధర్ వ్యవహారం జనసేన పార్టీకి తలనొప్పిగా మారిన సంగతి తెలిసిందే. దీనిపై జనసేన సైతం విచారణకు కమిటీ వేస్తున్నట్టు ప్రకటించింది.

## అప్పుల ఊబిలో రాష్ట్రాలు.. ఏపీ సహా టాప్ 10 స్టేట్స్ ఇవే




న్యూస్ డెస్క్, 31 జనవరి (తెలుగుగళం న్యూస్): భారత ఆర్థిక వ్యవస్థ వేగంగా అభివృద్ధి చెందుతోందని ప్రపంచ బ్యాంకు, అంతర్జాతీయ ద్రవ్య నిధి వంటి అంతర్జాతీయ సంస్థలు ప్రశంసిస్తున్నాయి. అయితే ఈ వృద్ధి మధ్యలోనే అనేక రాష్ట్రాలు తీవ్రమైన అప్పుల భారంతో కుంగిపోతున్నాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) విడుదల చేసిన 2025 ఆర్థిక సంవత్సర గణాంకాలు ఈ ఆందోళనకర నిజాలను వెలుగులోకి తీసుకొచ్చాయి. ఆర్బీఐ డేటా ప్రకారం, దేశంలోని కొన్ని పెద్ద రాష్ట్రాలు తమ పన్ను మరియు పన్నుయేతర ఆదాయంలో 40 శాతం వరకు కేవలం రుణాలపై వడ్డీ చెల్లింపులకే ఖర్చు చేస్తున్నాయి. దీనివల్ల అభివృద్ధి పనులు, మౌలిక సదుపాయాలు, ఆరోగ్యం, విద్య వంటి కీలక రంగాలకు సరిపడా నిధులు కేటాయించలేని పరిస్థితి ఏర్పడుతోంది. అప్పుల భారంతో అత్యధిక ఒత్తిడిని ఎదుర్కొంటున్న రాష్ట్రాల జాబితాలో పశ్చిమ బెంగాల్ మొదటి స్థానంలో నిలిచింది. 2025 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రం సుమారు రూ.1.09 లక్షల కోట్ల ఆదాయం పొందగా, అందులో రూ.45,000 కోట్లకు పైగా వడ్డీ చెల్లింపులకే వెచ్చించాల్సి వచ్చింది. అంటే మొత్తం ఆదాయంలో దాదాపు 42 శాతం వడ్డీకే వెళ్లిపోయింది. ఇక, రెండో స్థానంలో ఉన్న పంజాబ్ తన ఆదాయంలో 34 శాతం వడ్డీ చెల్లింపులకే ఖర్చు చేసింది. రూ.70,000 కోట్ల ఆదాయంలో సుమారు రూ.24,000 కోట్లు వడ్డీగా చెల్లించింది. ఆ తర్వాత బీహార్ మూడో స్థానంలో నిలిచింది.

## పాక్, చైనాలను వణికించే న్యూస్.. భారత్‌లోనే ఎస్.యూ-57ఈ ఫైటర్ జెట్ తయారీ..!




న్యూస్ డెస్క్, 31 జనవరి (తెలుగుగళం న్యూస్): భారత్ అత్యాధునిక 5వ జనరేషన్ స్టెల్త్ ఫైటర్ జెట్ తయారీకి సిద్ధమవుతోంది. భారత్-రష్యాలు కసలి భారత్‌లోనే ఎస్.యూ-57ఈ ఫైటర్ జెట్ ఉత్పత్తి కోసం కోసం చర్చలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఇదే నిజమైతే పాకిస్తాన్, చైనాలకు భయం మొదలు కావల్సిందే. ఈ చర్చలు ఫలితాలను ఇస్తే, భారత్ “మేక్ ఇన్ ఇండియా” కార్యక్రమానికి మరింత బలం చేకూరుతుంది. రక్షణ రంగంలో స్వావలంభన ఏర్పడుతుంది. ఇదే సమయంలో భారత్ స్వదేశీ టెక్నాలజీతో తయారు చేసుకుంటున్న 5వ తరం యుద్ధవిమానం ఏఎంసీహెచ్‌కు మద్దతు లభిస్తుంది. అయితే, ఈ చర్చలపై రష్యా నుంచి బలమైన సంకేతాలు ఉన్నప్పటికీ, న్యూఢిల్లీ ఇంకా దీనిపై అధికారికంగా స్పందించలేదు.

ఎస్.యూ-57ఈ ఫైటర్ జెట్ :

ఎస్.యూ-57ఈ ఫైటర్ జెట్ రష్యా తయారీ ఫిఫ్త్ జనరేషన్ ఫైటర్ జెట్. ఇది ఎగుమతి వేరియంట్. శత్రుదేశాల రాడార్‌లకు చిక్కుండా దాడి చేసే సామర్థ్యం ఉంది. సూపర్ క్రూయిజ్ ఎబిలిటీ, అధునాతన ఏవియానిక్స్, సెన్సార్ ఫ్యూర్, లాంగ్ రేంజ్ ఎయిట్ టూ ఎయిర్, ఎయిర్ టూ గ్రౌండ్ ఆయుధాలతో దాడి చేసే సామర్థ్యం కలిగి ఉంది. దీంతో పాటు చైనీస్, అమెరికన్ 5వ తరం యుద్ధ విమానాలతో పోలిస్తే తక్కువ నిర్మాణ ఖర్చు దీని ప్రత్యేకత.

### నగరంలో అంతులేని విషాదం.. కుటుంబం సామూహిక ఆత్మహత్య




### కీలక పాత్ర ఆయనదే.. నకిలీ మద్యం కేసులో సంచలన విషయాలు





### హైదరాబాద్ అభివృద్ధికి రూ.11,460 కోట్లు..




### కొడుకు కాదు రాక్షసుడు
తల్లిదండ్రులు, చెల్లిని హత్య చేసి, ఆపై!




### 400 మీటర్ల ప్రయాణానికి రూ.18 వేలు..




### లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా చిక్కిన ఇన్‌స్పెక్టర్




### వాకింగ్‌కు వెళ్లి వస్తుండగా ఎదురింటి కుక్క దాడి..
మహిళ ముఖంపై 50కు పైగా కుట్లు



# జనం నుంచి వనంలోకి అమ్మవారు

**తెలంగాణ ఆత్మగౌరవానికి చిరునామా మేడారం మహా జాతర**
**లక్షలాది భక్తుల మహాసంద్రం.. వనదేవతల నామస్మరణతో దిక్కులు మారుమోగిన అడవులు**
**సమ్మక్క-సారలమ్మల సన్నిధిలో భక్తి,సంప్రదాయం,సంస్కృతి త్రివేణి సంగమం**




తెలుగు గళం న్యూస్ ములుగు మేడారం: తెలంగాణ నేలపై భక్తి శిఖరాలను తాకిన మహోన్నత ఉత్సవం మేడారం మహా జాతర.ప్రకృతి ఒడిలో, అరణ్యాల మధ్య, ఆదివాసి సంప్రదాయాల గుండెల్లో జన్మించిన ఈ జాతర కేవలం ఒక మతపరమైన కార్యక్రమం కాదు. ఇది ఒక సంస్కృతి ప్రకటనడ ఒక చరిత్ర గాథడ ఒక సామూహిక ఆత్మస్మరణ." జనం జనం నుంచి వనంలోకి అమ్మవార్లు " అన్న నినాదానికి అక్షరార్థం పలికేలా,దేశం నలుమూలల నుంచే కాకుండా పక్క రాష్ట్రాల నుంచి కూడా లక్షలాది భక్తులు మేడారం అడవుల వైపు తరలివచ్చారు. ఎక్కడ చూసినా భక్తుల ప్రవాహండ అడుగడుగునా " జై సమ్మక్కసారలమ్మ" నినాదాలుడ అడవులంతా భక్తిరసంతో మారుమోగిపోయాయి.ప్రతి రెండేళ్లకోసారి జరిగే ఈ మహా జాతర సందర్భంగా మేడారం ప్రాంతం ఒక తాత్కాలిక మహానగరంగా మారింది.ఎడతెరిపి లేకుండా సాగిన భక్తుల రాకతో అరణ్యమంతా ఉత్సవ కాంతులతో విరాజిల్లింది.



ఆదివాసి పోరాట చరిత్రకు జీవంత ప్రతిరూపం

మేడారం మహా జాతర వెనుక వేల ఏళ్ల పోరాట చరిత్ర దాగి ఉంది. కాకతీయుల కాలంలో జరిగిన ఆదివాసి తిరుగుబాటులో,రాజ్యాధికారానికి ఎదురుగా నిలబడి అణచివేతకు వ్యతిరేకంగా పోరాడిన వీర వనిత లిసమ్మక్కలి, ఆమె కుమార్తె సారలమ్మ చేసిన త్యాగమే ఈ జాతరకు ప్రాణం.రాజ్యాధికారానికి తలవంచని ఆదివాసి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన సమ్మక్కసారలమ్మలు, నేటికీ ప్రజల గుండెల్లో దేవతలుగా నిలిచారు. అందుకే మేడారంలో విగ్రహాలు లేవుడ గర్భగుడులు లేవు.

వనమే ఆలయం.. ప్రకృతే దేవతడ

అదే మేడారం మహా జాతర ప్రత్యేకత

అమ్మవార్ల రాకతో పరవశించిన అరణ్యాలు

నాగోబా, చిలుకలగుట్ట,కన్నాయిగూడెం అడవుల నుంచి వనదేవతలు మేడారం వైపు పయనించే ఘట్టం జాతరలో అత్యంత పవిత్రమైన సందర్భం. అమ్మవార్ల పల్లకీలు అడవిలోకి ప్రవేశించే వేళ దప్పుల చప్పుళ్లు, గుస్సాడి నృత్యాలు, సంప్రదాయ వేషధారణలతో ఆదివాసీలు చేసిన నృత్యాలు జాతరను శిఖరానికి చేర్చాయి.భక్తులు తమ మొక్కులు చెల్లిస్తూ బెల్లం, కొబ్బరికాయలు, చీరలు, పసుపుకుంకుమ, నగదు కానుకలను అమ్మవార్లకు సమర్పించారు. "అమ్మ దయ ఉంటే చాలు" అన్న అపార విశ్వాసంతో ఎండావానా లెక్కచేయకుండా భక్తులు తరలివచ్చారు.

భక్తుల సముద్రంతో మహానగరంగా మారిన మేడారం

జాతర రోజుల్లో మేడారం ప్రాంతం ఒక భారీ తాత్కాలిక నగరంగా రూపాంతరం చెందింది. లక్షలాది వాహనాలు, వేలాది పాదయాత్రికులు, నిత్యం కొనసాగే రాకపోకలతో అడవులు జనసంద్రంగా మారాయి.భక్తుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేసింది.

వేలాది మంది పోలీసులు, అర్ధసైనిక దళాల మోహరింపు

సీసీ కెమెరాల ద్వారా నిఘా

ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక ప్రణాళిక

వైద్య శిబిరాలు, అంబులెన్సులు

తాగునీరు, పారిశుధ్య ఏర్పాట్లు

అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ జాతరను సజావుగా నిర్వహించారు.

సంప్రదాయం సాంకేతికత మధ్య సౌహార్ద సమన్వయం

వేల ఏళ్ల సంప్రదాయాలకు ఏమాత్రం భంగం కలగకుండా,ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ జాతర నిర్వహణ సాగింది. సంప్రదాయంపాలన మధ్య సమతుల్యతకు మేడారం జాతర ఒక ఆదర్శంగా నిలిచింది.

సామాజిక సమానత్వానికి నిలువెత్తు నిదర్శనం

కులంమతంప్రాంతం అనే భేదాలు లేకుండా, పేద-పెద్ద తేడా లేకుండా అందరూ అమ్మవారి భక్తులే. మేడారం జాతర సామాజిక సమానత్వానికి, మానవ ఐక్యతకు జీవంత ప్రతీకగా నిలుస్తోంది.

ప్రపంచ దృష్టిని ఆకర్షించిన మేడారం

ప్రపంచంలోనే అతిపెద్ద ఆదివాసి జాతరగా గుర్తింపు పొందిన మేడారం మహా జాతర,అంతర్జాతీయ స్థాయిలోనూ ప్రత్యేక గుర్తింపును సంపాదించింది. ప్రతి జాతరతో మేడారం పేరు ప్రపంచ పటంపై మరింత బలంగా నమోదవుతోంది.

మేడారం జాతర – ఒక ఉత్సవం కాదుడ ఒక ఆత్మ

మేడారం మహా జాతర కేవలం ఒక భక్తి కార్యక్రమం కాదు.

ఇది ఒక చరిత్ర...

ఒక పోరాటం..

ఒక సంస్కృతి ప్రకటన..

ప్రకృతితో మనిషి అనుబంధానికి ప్రతీకగా, తరతరాల ఆదివాసి ఆత్మగౌరవానికి జీవంత సాక్ష్యంగా మేడారం నిలుస్తోంది.

భక్తి ఉంటే దారి తప్పదు..

సంప్రదాయం ఉంటే చరిత్ర నిలుస్తుంది..

సమ్మక్క-సారలమ్మ ఉంటే..

అడవే ఆలయం అవుతుంది.





## సమ్మక్క-సారలమ్మ పూజారులకు లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ




తెలుగు గళం న్యూస్ జఫర్ఘడ్: జనగామ జిల్లా జఫర్గడ్‌లో భక్తజన సందోహ కార్యక్రమం ఘనంగా నిర్వహణ జఫర్గడ్‌లో సమ్మక్కసారలమ్మ పూజలు నిర్వహిస్తున్న సందర్భంగా భక్తజన సందోహ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ జఫర్గడ్ ఆధ్వర్యంలో, రీజియన్ చైర్మన్ పొన్నాల సంయుక్త సహకారంతో సమ్మక్కసారలమ్మ పూజారులకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు.అనంతరం లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గుడి పూజారులను శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ అధ్యక్షులు పూర్ణచందర్ మాట్లాడుతూ.."గత 50 సంవత్సరాల తరువాత జఫర్గడ్‌లో సమ్మక్కసారలమ్మ జాతర నిర్వహించుకోవడం ఎంతో గర్వకారణం. దీనికి సహకరించిన గ్రామ ప్రజలందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు" అని అన్నారు.ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ స్టేషన్ ఘనపూర్ ట్రెజరర్ కోతి అశోక్, సెక్రటరీ అంచూరి యుగంధర్, ట్రెజరర్ మెరుగు బాలరాజులతో పాటు సభ్యులు కన్నా రాజ్ కమల్, మెరుగు రాజు, శ్రవణ్ మాడ, శ్రీధర్, బైరి వెంకటేశ్వర్లు, సంతోష్, కందగట్ల శివప్రసాద్, అబిడి రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.అలాగే సమ్మక్కసారలమ్మ జాతర కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## సత్తుపల్లి మున్సిపల్ ఎన్నికలు 17వ వార్డులో దూసుకెళ్తున్న స్వరూపరాణి



సత్తుపల్లి,ఆర్ సి,జనవరి 31 (తెలుగుగళం)న్యూస్: సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యురాలు మట్టా రాగమయి దయానంద్ మరియు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ ఆశీస్సులతో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన 17 వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిని చవ్వా స్వరూపా రాణి ప్రచారంలో దూసుకెళ్తుంది.వార్డు అభివృద్ధి ధ్యేయంగా,ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేసే మీ అభ్యర్థిని స్వరూపారాణిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

## సత్తుపల్లి మున్సిపల్ ఎన్నికలు - 7వ వార్డులో దూసుకెళ్తున్న నసీమా"



సత్తుపల్లి,ఆర్ సి,జనవరి 31 (తెలుగుగళం)న్యూస్ :సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యురాలు మట్టా రాగమయి దయానంద్ మరియు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ ఆశీస్సులతో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన 07 వ వార్డు అభ్యర్థిని మహమ్మద్ నసీమా షరీఫ్ ప్రచారంలో దూసుకెళ్తుంది. వార్డు అభివృద్ధి ధ్యేయంగా, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేసే మీ అభ్యర్థిని మహమ్మద్ నసీమా షరీఫ్ ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

## వేంసూరు మండలంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి పర్యటన"



సత్తుపల్లి,ఆర్ సి,జనవరి 31(తెలుగుగళం)న్యూస్:సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని వేంసూరు మండలంలో పలు గ్రామాల్లో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి పర్యటించారు. పలు గ్రామాల్లో తన సన్నిహితులు కార్యకర్తలు మరియు నాయకులను కలుసుకున్నారు.వేంసూరు,మర్లపాడు, దుద్దేపూడి,అడసర్లపాడు, భరణిపాడు,వెంకటాపురం పలు గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా పిడమర్తి మాట్లాడుతూ వేంసూర్ మండలంతో తనకు చాలా అనుబంధ ఉందని అనేక గ్రామాల్లో తన సన్నిహితులు ఉద్యమకారుల నాయకులు తనతో కలిసి పని చేశారని వారిని చూడటం ఆనందంగా ఉందని ఇక్కడకు రావటం అంటే తనకు చాలా ఇష్టమని చెప్పారు.

## 05 వ వార్డులో దూసుకెళ్తున్న కాంగ్రెస్ అభ్యర్థి హకీమ్"




సత్తుపల్లి,ఆర్ సి,జనవరి31 (తెలుగుగళం)న్యూస్:సత్తుపల్లి పట్టణంలోని ఐదవ వార్డులో శివసాయి నగర్ లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థి హకీమ్ ప్రచారశీలో దూసుకెళ్తున్నారు.గడప గడపకు తిరుగుతూ విస్తృత ప్రచారం చేస్తున్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన ప్రజా సంక్షేమ పథకాలు ప్రచారం చేస్తున్నారు.అవే తన గెలుపుకు దోహదం చేస్తాయని హకీమ్ ధీమా వ్యక్తం చేశారు.పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పుర పోరులో బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి కూసంపూడి"




సత్తుపల్లి,ఆర్ సి,జనవరి31 (తెలుగుగళం) న్యూస్:సత్తుపల్లి పట్టణ మున్సిపాలిటీలోని గాంధీనగర్ 14వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి,మాజీ చైర్మన్ కూసంపూడి మహేష్ ఎన్నికల ప్రచారశీ ముమ్మరంగా నిర్వహించారు.పేదలు మహేష్ కు బాధలు చెప్పుకున్నారు.గెలుపు తధ్యమని ఊహాగానాలు వినిపిస్తున్నాయి.ఈ కార్యక్రమంలో:బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## మరిపెడలో మండల స్థాయి సీఎం కప్ ఎంపిక ఆటల పోటీలు ప్రారంభం




తెలుగు గళం న్యూస్ మహబూబాబాద్ జిల్లా: మరిపెడ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో మండల స్థాయి సీఎం కప్ ఆటల పోటీల ఎంపికలు ప్రారంభమయ్యాయి. ఈ పోటీలకు మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి వేణుగోపాల్ రెడ్డి చైర్మన్‌గా, మండల విద్యాశాఖ అధికారి అనిత దేవి కన్వీనర్‌గా వ్యవహరిస్తున్నారు.

వివిధ క్రీడలకు సెలక్షన్లు: ఈ ఎంపిక పోటీల్లో భాగంగా అథ్లెటిక్స్, ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, కరాటే, చెస్, ఫుట్‌బాల్ క్రీడలకు సెలక్షన్లు నిర్వహించినట్లు పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఈ. అనంతరావు, పంచాయతీ కార్యదర్శి రామోజీ తెలిపారు.

శారీరక ఆరోగ్యం ఉంటే మానసిక ఉత్సాహం: ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శారీరకంగా ఆరోగ్యంగా ఉన్నప్పుడే మానసిక ఆరోగ్యం మెరుగ్గా ఉంటుందని, విద్యలోనైనా, చేసే పనులలోనైనా క్రీడలు చురుకుదనాన్ని పెంపొందిస్తాయని అన్నారు.

ఎంపికైన క్రీడాకారులకు బహుమతులు: తదుపరి క్రీడల్లో ఎంపికైన క్రీడాకారులకు బహుమతులు ప్రదానం చేశారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు బయగాని రామ్మోహన్, సీఎం కప్ మరిపెడ మండల క్రీడల ఇంచార్జ్ రాజకుమారి, సీనియర్ పీటి వంగా రవి, ఇతర పీడీలు రమాదేవి, రాంబాబు, స్వప్న, శ్రీకాంత్, శివ, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది రాజా, క్రీడాకారులు పాల్గొన్నారు

# గుర్రంపేట మినీ మేడారం జాతరలో శ్రీ సమ్మక్క-సారలమ్మలను దర్శించుకున్న ఎమ్మెల్యే

**వనదేవతలకు ప్రత్యేక పూజలు, భక్తులకు మెరుగైన సౌకర్యాలపై అధికారులకు సూచనలు**

**జాతర కమిటీ, గ్రామ పెద్దల ఘన స్వాగతం**





తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి: భూపాలపల్లి మండలం గుర్రంపేట గ్రామంలో ఘనంగా జరుగుతున్న శ్రీ సమ్మక్క-సారలమ్మ మినీ మేడారం జాతరలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వనదేవతలైన శ్రీ సమ్మక్క-సారలమ్మలను భక్తిశ్రద్ధలతో దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించారు.జాతర స్థలానికి చేరుకున్న ఎమ్మెల్యేకు జాతర కమిటీ నిర్వాహకులు, గ్రామ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు డప్పు చప్పుళ్లతో, శాలువాలు కప్పి ఘనంగా స్వాగతం పలికారు.జాతర ప్రాంగణం మొత్తం కలియ తిరుగుతూ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు.జాతరకు వచ్చే భక్తుల కోసం తాగునీరు, విద్యుత్, పారిశుధ్యం, రాకపోకల సౌకర్యాలు సమర్థవంతంగా ఏర్పాటు చేశామని ఎమ్మెల్యే తెలిపారు. భద్రతా పరంగా కూడా పోలీస్ యంత్రాంగం సమన్వయంతో తగిన చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. జాతర సమయంలో శాంతిభద్రతలు కాపాడేందుకు అధికారులు, స్వచ్ఛంద సంస్థలు కలిసి పనిచేయాలని సూచించారు.గుర్రంపేట మినీ మేడారం జాతరకు పరిసర గ్రామాలతో పాటు ఇతర మండలాల నుంచి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇది వనదేవతలైన సమ్మక్కసారలమ్మలపై ప్రజల అపారమైన విశ్వాసానికి నిదర్శనమని అన్నారు.జాతరను సంప్రదాయబద్ధంగా,శాంతియుతంగా నిర్వహించేందుకు జాతర కమిటీ చేస్తున్న కృషిని ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో జాతర కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సత్తుపల్లి మున్సిపల్ ఎన్నికలు 16వ వార్డులో విజయం వైపు జొన్నలగడ్డ“



సత్తుపల్లి,ఆర్ సి,జనవరి31 (తెలుగుగళం)న్యూస్:సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యురాలు మట్టా రాగమయి దయానంద్ మరియు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ ఆశీస్సులతో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కౌన్సిలర్ 16 వ వార్డు అభ్యర్థి అభ్యర్థి జొన్నలగడ్డ శ్రీను(దేవి స్వీట్స్ అధినేత)ముమ్మర ప్రచారం చేస్తున్నారు.జొన్నలగడ్డ విజయం వైపు దూసుకెళ్తున్న పరిస్థితి అగుపిస్తుంది. వార్డు అభివృద్ధి ధ్యేయంగా, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేసే మీ అభ్యర్థి జొన్నలగడ్డ శ్రీను ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.చేయూతనిద్దాం“అభివృద్ధిని సాధిద్దాం అని ప్రజలను శ్రీను అభ్యర్థించారు.

## రైతాంగానికి రైతు భరోసా నిధులు విడుదల చేయాలి

**నల్లు సుధాకర్ రెడ్డి సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు**



తెలుగు గళం న్యూస్ మహబూబాబాద్ జిల్లా: వ్యవసాయానికి పెట్టుబడిగా అందించే రైతు భరోసా నిధులను రైతాంగానికి వెంటనే విడుదల చేసి ఆదుకోవాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, ఆత్మ కమిటీ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు,మరిపెడ మున్సిపల్ కేంద్రంలో జరిగిన సిపిఐ సమావేశంలో సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ రబీ సీజన్ ప్రారంభమై రెండు నెలలుగా కావోస్తున్నా రైతు భరోసా నిధులు ఇప్పటివరకు విడుదల చేయకపోవడంతో పెట్టుబడులకు డబ్బులు లేక రైతాంగం తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వెంటనే ప్రభుత్వం రైతుల ఖాతాలో రైతు భరోసా నిధులు జమ చేయాలని డిమాండ్ చేశారు ధరణి పోర్టల్ వలన రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ప్రజా ప్రభుత్వం భూ భారతి పోర్టల్ని తెచ్చినప్పటికీ క్షేత్రస్థాయిలో రైతుల సమస్యలు ఏ మాత్రం పరిష్కారం కావడం లేదని దానిని రైతాంగానికి అందుబాటులో వచ్చే విధంగా కృషి చేయాలని కోరారు,ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ గౌడ్,జిల్లా కౌన్సిల్ సభ్యులు అబ్దుల్ రషీద్, తురక రమేష్, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు

# మరిపెడ మున్సిపాలిటీ లోని బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులతో సమావేశం

**మున్సిపాలిటీ ఎన్నికలలో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చ**

**డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్,ఎన్నికల ఇన్చార్జి ఏనుగుల రాకేష్ రెడ్డి**



తెలుగు గళం న్యూస్ మహబూబాబాద్ జిల్లా: మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని ఏర్పాటు చేసిన మున్సిపల్ ఎన్నికల దిశా నిర్దేశం చేస్తున్న డోర్నకల్ మాజీ శాసనసభ్యులు డిఎస్ రెడ్యానాయక్,మరిపెడ మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి, మున్సిపాలిటీ బరిలో నిలబడిన అభ్యర్థులకు ఈ సమావేశంలో ప్రచారంలో అభ్యర్థులు అనుసరించాల్సిన వ్యూహాలపై వారు అభ్యర్థులకు సూచనలు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అవసరాల అవగాహన స్థానిక సమస్యలు, ప్రజల ఆశలు, అవసరాలను ప్రత్యక్షంగా తెలుసుకోవాలి. గ్రామసభలు,సమావేశాల ద్వారా ప్రజలతో నేరుగా మమేకం కావడం కీలకం అన్నారు,స్పష్టమైన హామీలు,కార్యాచరణ ప్రణాళిక అసాధ్యమైన హామీలకన్నా, అమలు చేయగలిగిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించడం ద్వారా విశ్వసనీయత పెరుగుతుంది అన్నారు,శుభ్రమైన ప్రతిఛాయ (ఇమేజ్) అభ్యర్థి వ్యక్తిగత జీవితం,గత సేవలు ప్రజలకు ఆదర్శంగా ఉండాలి.నైతిక విలువలు, నిజాయితీ ప్రజలను ఆకర్షిస్తాయి అన్నారు,సమర్థవంతమైన ప్రచారం ఇల్లు ఇల్లు తిరిగి ప్రచారం, సమావేశాలు, ప్రచార సామగ్రి ద్వారా అభ్యర్థి సందేశం స్పష్టంగా ప్రజలకు తెలిసే విధంగా ఉండాలి అన్నారు,యువత, మహిళల భాగస్వామ్యం యువత, మహిళల సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి వారికి భాగస్వామ్య అవకాశాలు కల్పించడం ద్వారా మద్దతు పెరుగుతుంది అన్నారు,సోషల్ మీడియా వినియోగం సోషల్ మీడియా ద్వారా అభ్యర్థి అభిప్రాయాలు, కార్యక్రమాలను విస్తృతంగా ప్రజలకు చేరవేయవచ్చు అన్నారు,పార్టీ శ్రేణులతో సమన్వయం పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ సమష్టి కృషితో ముందుకు సాగాలి అని మున్సిపల్ ఎన్నికలలో నిలబడిన అభ్యర్థులకు దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు,మాజీ ఒడిసిఎంఎస్ చైర్మన్ కుడితి మహేందర్ రెడ్డి, బాలాజీ నాయక్,లతీఫ్,గంధసిరి కృష్ణ,గంట్ల మహిపాల్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ కొమ్ము నరేష్,గంగరబోయిన రమేష్,గోల్కొండ వెంకన్న, పేపర్ శ్రీనివాస్,బిఆర్ స్ పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత

**హెల్మెట్, సీటు బెల్టు ధరించి ప్రాణాలను కాపాడుకుందాం**

**సత్తుపల్లి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎం.వి. శ్రీనివాసరావు**

**మద్యం సేవించి వాహనాలు నడపరాదు**

**అసిస్టెంట్ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి**

**వేగానికి లేదు లిమిట్, అతివేగంతో ప్రాణాని కి గ్యారెంటీ లేదు**

**మండల విద్యాశాఖ అధికారి రాజేశ్వరరావు**





సత్తుపల్లి,ఆర్ సి,జనవరి31(తెలుగుగళం)న్యూస్:రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని సత్తుపల్లి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జొన్నలగడ్డ నాగ శ్రీనివాసరావు అన్నారు. శనివారం సత్తుపల్లి పట్టణం స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన రోడ్డు భద్రత వారోత్సవాలు ర్యాలీ సందర్భంగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశంలోని ఎక్కడా లేనివిధంగా తెలుగు రాష్ట్రాలలో అత్యధిక ప్రమాదాలు జరుగుతున్నాయని మనం నిర్లక్ష్యంగా రోడ్డు భద్రతా నియమాలు పాటించకపోవడం,మద్యం సేవించి వాహనం నడపడంతో పెద్ద ఎత్తున ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని స్పష్టం చేశారు.ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తూ వాహనదారులు హెల్మెట్,సీట్ బెల్ట్ ధరించి వాహనాలను నడిపితే 80 శాతం ప్రమాదాలలో ప్రాణాలు కాపాడుకోవచ్చని ప్రతి ఒక్కరు రోడ్డు ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనాలు నడప రాదని, రోడ్డు భద్రత నియమాలు ప్రతి ఒక్కరు పాటించి ప్రమాదాల నివారణకు సహకరించాలని కోరారు, మండల విద్యాశాఖ అధికారి సిహెచ్ రాజేశ్వరరావు మాట్లాడుతూ, వేగం కన్నా ప్రాణం మిన్న వేగానికి లిమిట్ లేదని అతివేగంగా నడిపితే ప్రాణానికి గ్యారెంటీ ఉండదని ప్రతి ఒక్కరు గుర్తించి రోడ్డు భద్రత నియమాలను పాటిస్తూ సురక్షితంగా వాహనాలను నడపాలని సురక్షితంగా జీవించాలని పేర్కొన్నారు, రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పిస్తూ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ విద్యార్థిని విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించి,ర్యాలీ ప్రారంభించగా సత్తుపల్లి పట్టణంలో మెయిన్ రోడ్డు పాత సెంటర్, బస్టాండ్ రింగ్ సెంటర్ మీదిగా అంబేద్కర్ విగ్రహం వద్దకు ర్యాలీ నిర్వహించి విద్యార్థులచే మానవహారం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో:విశ్వశాంతి విద్యాలయం కరస్పాండెంట్, పసుమర్తి నాగేశ్వరరావు, కే పి ఆర్ గౌతమ్ స్కూల్ ప్రిన్సిపాల్ కిరణ్ కుమార్,శ్రీ చైతన్య టెక్నో స్కూల్ కరస్పాండెంట్, ప్రిన్సిపల్ మురళి, టాలెశీట్ స్కూల్,మదర్ తెరిసా విద్యాసంస్థల అధ్యాపక బృందం, బెటాలియన్ సిబ్బంది,సత్తుపల్లి పోలీస్ సిబ్బంది,విద్యార్థిని విద్యార్థులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తిరుమలగిరి మినీ మేడారం జాతరలో శ్రీ సమ్మక్కసారలమ్మ హుండీ లెక్కింపు ప్రారంభం

**జాతర కమిటీ ఆధ్వర్యంలో పారదర్శకంగా లెక్కింపు ప్రక్రియ**

**భక్తుల విరాళాలను ఆలయ అభివృద్ధికి వినియోగిస్తాం-కమిటీ సభ్యులు**



తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి రేగొండ: తిరుమలగిరి మినీ మేడారం జాతర సందర్భంగా శ్రీ సమ్మక్క-సారలమ్మ ఆలయంలో ఏర్పాటు చేసిన హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని జాతర కమిటీ ఆధ్వర్యంలో శనివారం అధికారికంగా ప్రారంభించారు. జాతరకు తరలివచ్చిన లక్షలాది మంది భక్తులు భక్తిశ్రద్ధలతో సమర్పించిన కానుకలు,విరాళాలను లెక్కించే ప్రక్రియను పూర్తిస్థాయి పారదర్శకతతో నిర్వహిస్తున్నట్లు జాతర కమిటీ తెలిపింది.హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని ఆలయ సంప్రదాయాల ప్రకారం పూజల అనంతరం ప్రారంభించారు. ఈ సందర్భంగా జాతర కమిటీ సభ్యులు, ఆలయ నిర్వాహకులు, అధికార ప్రతినిధులు హాజరై లెక్కింపు ప్రక్రియను పర్యవేక్షించారు. ఎలాంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా సీసీ కెమెరాల నిఘాలో, ప్రత్యేక కౌంటర్ల ద్వారా నగదు, బంగారం, వెండి తదితర కానుకలను వేర్వేరుగా లెక్కిస్తున్నారు.మినీ మేడారం జాతర సందర్భంగా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలతో పాటు పొరుగున ఉన్న జిల్లాల నుంచి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. మొక్కులు చెల్లిస్తూ భక్తులు సమర్పించిన విరాళాలు భారీగా వచ్చినట్లు కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఇది సమ్మక్కసారలమ్మలపై భక్తుల అపారమైన విశ్వాసానికి నిదర్శనమని వారు తెలిపారు.హుండీ ద్వారా సమకూరిన నిధులను ఆలయ అభివృద్ధి, భక్తులకు మౌలిక వసతుల కల్పన, జాతర నిర్వహణకు సంబంధించిన ఖర్చులు, పరిశుభ్రత, తాగునీరు, విద్యుత్ సదుపాయాల మెరుగుదల వంటి పనులకు వినియోగిస్తామని జాతర కమిటీ వెల్లడించింది. భవిష్యత్తులో తిరుమలగిరి మినీ మేడారాన్ని మరింత సౌకర్యవంతంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు.హుండీ లెక్కింపు ప్రక్రియ పూర్తయ్యాక మొత్తం ఆదాయ వివరాలను అధికారికంగా ప్రకటిస్తామని కమిటీ సభ్యులు స్పష్టం చేశారు. లెక్కింపు పూర్తయ్యే వరకు భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టంగా కొనసాగుతాయని, పోలీసుల సహకారంతో కార్యక్రమం సజావుగా సాగుతున్నట్లు పేర్కొన్నారు.





# సీఎం రేవంత్ రెడ్డి భూపాలపల్లి పర్యటనను చరిత్రాత్మకంగా విజయవంతం చేయాలి

## నియోజకవర్గవ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణుల సమన్వయంతో ఘన ఏర్పాట్లు

### ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలిరావాలి-ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి గణపురం/రేగొండ: మునిసిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి త్వరలో భూపాలపల్లికి రానున్న నేపథ్యంలో, ఈ పర్యటనను భూపాలపల్లి నియోజకవర్గ చరిత్రలో నిలిచేలా ఘనంగా విజయవంతం చేయాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పిలుపునిచ్చారు.నియోజకవర్గంలోని అన్ని గ్రామాల ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు, ప్రజలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి సీఎం సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు.ఈ మేరకు శనివారం ఎమ్మెల్యే జీఎస్సార్ రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు, వివిధ మండలాల కాంగ్రెస్ అధ్యక్షులతో కలిసి గణపురం మండలం చెల్పూరు గ్రామ శివారులోని కర్నాలకుంట చెరువు పక్కన ఉన్న ఖాళీ మైదానాన్ని సందర్శించి పరిశీలించారు. సీఎం సభ నిర్వహణకు అనువైన ప్రదేశమని నిర్ధారించుకుని, ఏర్పాట్లపై సమగ్రంగా సమీక్షించారు.ఈ సందర్భంగా సభా వేదిక ఏర్పాటు, హెలీప్యాడ్ స్థలం, వాహనాల పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా ఏర్పాట్లు, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు వంటి అంశాలపై ఎమ్మెల్యే అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. గణపురం సీఐ కరుణాకర్ రావు, ఎస్సై అశోక్‌లతో సమన్వయం చేసుకుని పోలీస్ బందోబస్తు, రాకపోకల నిర్వహణపై స్పష్టమైన సూచనలు చేశారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు సమర్థవంతంగా ఉండాలని అధికారులను ఆదేశించారు.

కొడవటంచలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి దర్శనం

అనంతరం రేగొండ మండలంలోని కొడవటంచ శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు,రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ ముఖ్య నాయకులు దర్శించుకున్నారు.ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం ప్రార్థనలు చేశారు.ఆలయ ప్రాంగణంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను ఎమ్మెల్యే పరిశీలించి, పనుల పురోగతిపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆలయ అభివృద్ధి పనులన్నీ వేగవంతంగా పూర్తి చేసి భక్తులకు మరింత సౌకర్యాలు కల్పించాలని సూచించారు.

రేగొండ కొత్తపల్లిగోరి మండలాల నేతలతో సమావేశం

అనంతరం కొడవటంచలో రేగొండ,కొత్తపల్లిగోరి మండలాలకు చెందిన వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి భూపాలపల్లి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లు, ప్రజల భాగస్వామ్యం, గ్రామాల నుంచి తరలివచ్చే కార్యకర్తల సమన్వయంపై ఎమ్మెల్యే దిశానిర్దేశం చేశారు.రెండు మండలాల్లోని ప్రతి గ్రామం నుంచి కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొనేలా ముందస్తు ప్రణాళిక రూపొందించాలని సూచించారు. సీఎం పర్యటన భూపాలపల్లి అభివృద్ధికి, ప్రజా ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేయడానికి కీలకమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.సీఎం రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో భూపాలపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ శ్రేణుల్లో నూతన ఉత్సాహం నెలకొంది. సభను విజయవంతం చేసేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇప్పటికే గ్రామస్థాయిలో ఏర్పాట్లు ప్రారంభించారు. ఈ పర్యటనతో మునిసిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మరింత బలం చేకూరుతుందనే విశ్వాసాన్ని నాయకులు వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట జిల్లా వ్యవసాయ కమిటీ మార్కెట్ చైర్మన్ గుటోజు కిష్టయ్య, జిల్లా నాయకులు మేకల బిక్షపతి,మోడెం ఉమేష్ గౌడ్, గండి తిరుపతి, పిఎసిఎస్ మాజీ చైర్మన్ నడిపెల్లి విజన్ రావు, వివిధ గ్రామాల సర్పంచులు యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.





## జివో 98 రద్దు పరచాలని డిమాండ్ చేస్తూ, ఫిబ్రవరి 4న గార్ల మండలంలో మోటర్ సైకిల్ ర్యాలీని జయప్రదం చేయండి

### మున్నేరు జల సాధన కమిటీ పిలుపు



తెలుగు గళం న్యూస్ గార్ల/జనవరి 31, మహబూబాబాద్ జిల్లా: జీవో 98 రద్దు పరచాలని, పాత మున్నేరు ప్రాజెక్టును పునర్నిర్మాణ చేసి, గార్ల మండల ఏరియా ప్రాంతాన్ని ఎడారిగా మార్చకుండా రైతులను ప్రజలను కాపాడాలని, కోరుతూ ఫిబ్రవరి 4, బుధవారం నాడు గార్ల మండల వ్యాప్తంగా సుమారు 100 మోటార్ సైకిల్ కు పైగా ర్యాలీ జరపాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛందంగా రైతులు, యువతీ, యువకులు, వివిధ వర్గాలకు సంబంధించిన వారు, పార్టీలకతీతంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. మున్నేరు జల సాధన కమిటీ కన్వీనర్ జి లక్ష్మణ్ నాయక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో తెలిపారు. జివో 98 రద్దు అయ్యే వరకు దశల వారి పోరాట కార్యక్రమాలు ఉంటాయని వీటికి రైతులు ప్రజలు అందరూ సహకరించాలని, లేనియెడల జీవో 98 లింకు కెనాల్ నిర్మాణం జరిగితే, గార్ల మండల ప్రాంతం మొత్తం ఎడారిగా మారే పరిస్థితి ఉందని, పరిపాలించే పాలకులు ఆలోచించి జీవో 98 రద్దు పరచాలని రాష్ట్ర రైతు సంఘం నాయకులు గౌని ఐలయ్య ఈ సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కందు నూరి శ్రీనివాస్, కట్టబోయిన శ్రీనివాస్, జి సక్రూ నాయక్, కత్తి సత్యం, లాయర్ విశ్వ, జడ సత్యనారాయణ, అజ్మీర వెంకన్న, పానుగంటి రాధాకృష్ణ, ఈశ్వర్ లింగం, మాజీ ఎంపిటిసి రమేష్, లోకేష్, తదితరులు పాల్గొని ప్రసంగించారు.

## రిక్షా రంగన్న కౌన్సిలర్ ఎన్నికకి పోటీ

### సత్తుపల్లి మున్సిపాలిటీ లో 14 వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా రిక్షా రంగన్న నామినేషన్ దాఖలు





సత్తుపల్లి, ఆర్ సి, జనవరి 31 (తెలుగుగళం) న్యూస్: సత్తుపల్లి పట్టణం గాంధీనగర్.9 రోడ్డు కు చెందిన ఇదుపులపాటి రంగ, సత్తుపల్లి ప్రజలందరూ ముద్దు గా పిలిచే పేరు రిక్షా రంగన్న ఇటీవల విడుదలైన తెలంగాణ రాష్ట్రం మున్సిపాలిటీ రెండో విడత సాధారణ మున్సిపాలిటీ ఎన్నికల్లో సత్తుపల్లి బీఆర్ఎస్ పార్టీ తరపున 14 వ వార్డు నుంచి మున్సిపల్ కౌన్సిలర్ గా పోటీ చేసేందుకు శుక్రవారం నామినేషన్లు దాఖలు చేశారు.ఈ సందర్భంగా ఆయన దిశ మీడియా తో మాట్లాడుతూ,గత 30.ఏళ్ళగా రిక్షా కార్మికుడిగా పనిచేస్తున్నాను. సత్తుపల్లి మున్సిపాలిటీ లో 14వ వార్డు ప్రజలందరికీ శుభ ఆ శుభ కార్యాల్లో కరోనా విపత్తు పరిస్థితుల్లోనూ రిక్షా సేవలు అందిస్తూ ప్రజల ఆదరాభిమానాలను పొందుతున్నానని రాష్ట్ర బీఆర్ఎస్ పార్టీ నాయకత్వం తన సేవలను గుర్తించి అభ్యర్థత్వాన్ని ఖరారు. చేసినట్లయితే గతంలో ఐదేళ్లు విద్య కమిటీ చైర్మన్ గా, పదేళ్లు రిక్షా అసోసియేషన్ ప్రెసిడెంట్ గా ఏకగ్రీవంగా కొనసాగానని నీతి నిజాయితీతో నిస్వార్థంగా ప్రజాసేవలు పార్టీ తరఫున మరింత మందికి మేలు చేసే విధంగా తప్పకుండా కృషి చేస్తానని నిస్వార్థంతో ప్రజాసేవ చేసేందుకే రాజకీయాల్లోకి వచ్చారని 14 వ వార్డు ప్రజలందరూ ఒక్కసారి రిక్షా రంగన్న ను ఆశీర్వదించాలని14వ వార్డు ఓటరు దేవుళ్ళను వేడుకుంటూ ప్రచారం కొనసాగిస్తున్నారు.

## ఐదు జిల్లాల్లో 358 సెక్షన్లలో రాయుడుపాలెం బెస్ట్" రాయుడుపాలెం సెక్షన్ కు ఉత్తమ పనితీరు అవార్డు"



సత్తుపల్లి,ఆర్ సి,జనవరి 31 (తెలుగుగళం) న్యూస్: సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని వేంసూరు మండలం రాయుడుపాలెం సెక్షన్ కు గడచిన 2025 సంవత్సరం గాను ఉత్తమ ప్రతిభ అవార్డును కర్నాటి వరుణ్ రెడ్డి ఐఏఎస్ సీఎండి టి జి ఎన్పి డిసిఎల్ వరంగల్ వారు గణతంత్ర దినోత్సవ సందర్భంగా అవార్డును ప్రకటించారు.ఇట్టి అవార్డును పాత ఐదు జిల్లాలు అనగా ఖమ్మం,వరంగల్, నిజామాబాద్,కరీంనగర్ మరియు ఆదిలాబాద్ జిల్లాలో గల మొత్తం 358 సెక్షన్లలో రాయుడుపాలెం సెక్షన్ ఉత్తమ ప్రతిభ కనబరిచింది. నిరంతరాయమైన విద్యుత్ సరఫరా, ట్రాన్స్ఫర్ ఫెయిల్యూర్స్ తగ్గించుట, రెవెన్యూ కలెక్షన్స్, కొత్త లైన్లు, ప్రమాదకరమైన లైన్లు మార్చడం, మిడిల్ పోల్స్, డ్యామేజి పోల్స్,33 కెవి కొత్త లైన్లు, పని తీరు సరిగా లేని మీటర్లు మార్చుట,లో ఓల్టేజ్ సమస్యలను అధిగమించుట,వినియోగదారుల సమస్య ల పరిష్కారం, సబ్ స్టేషన్ ల ఆధునీకరణ,మరియు కొత్త సర్వీస్ కనెక్షన్స్ రిలీజ్ మొదలగు వాటి అనుగుణంగా ఇట్టి అవార్డును ప్రకటించారు.ఇట్టి అవార్డును శుక్రవారం నాడు సిబ్బంది సమక్షం లో ఏఈ అనిల్ కుమార్ సెక్షన్ కు అంకితం చేశారు.

కార్యక్రమంలో: సబ్ ఇంజనీర్,లైన్ ఇన్స్పెక్టర్, లైన్మన్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## పశువుల,షెడ్ కు శంకుస్థాపన చేసిన సర్పంచ్ జున్ను కనుకయ్య యాదవ్



తెలుగు గళం న్యూస్/జనవరి 31 వరంగల్ జిల్లా :పర్వతగిరి మండలం జమాల్ పురం గ్రామంలో ఈ.జీ. ఎస్.పథకం లో గోదారి మణెమ్మ కు మంజూరు ఐన పశువుల షెడ్ కు శంకుస్థాపన చేసిన సర్పంచ్ జున్ను కనుకయ్య యాదవ్.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బండి కేతమ్మ,రాజు (ఈ జీ ఎస్)పంచాయతీ కార్యదర్శి అనిత, ఫీల్డ్ అసిస్టెంట్ కవిత, తదితరులు పాల్గొన్నారు.

## బెటాలియన్ కమాండెంట్ అంజయ్య ను సత్కరించిన అమ్ములుబాబు"



సత్తుపల్లి,ఆర్ సి,జనవరి31 (తెలుగుగళం)న్యూస్:సత్తుపల్లి మండల పరిధిలోని గంగారం గ్రామంలో గల 15 వ బెటాలియన్ కమాండెంట్ అంజయ్య ను మండల పరిధిలోని బేతుపల్లి గ్రామ నూతన సర్పంచ్ దొడ్డా రాజేంద్రప్రసాద్(అమ్ములు బాబు)మర్యాదపూర్వకంగా కలిసి శాలువ కప్పి సత్కరించారు.వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఎటువంటి అవసరం ఉన్నా తెలిపితే సహకరిస్తామని దొడ్డా అంజయ్య కు హామీ ఇచ్చారు. అనంతరం అంజయ్య అమ్ములుబాబు ను శాలువ కప్పి సత్కరించారు.

## పుర పోరు ప్రచారంలో 19 వార్డులో దూసుకెళ్తున్న గులాబీ,ఎరుపు దళం"

### సమస్యల పరిష్కారం కోసం అవిశ్రాంతంగా కృషి చేస్తా:పాకలపాటి లక్ష్మీ(19 వార్డు సీపీఎం కౌన్సిలర్ అభ్యర్థిని)



సత్తుపల్లి,ఆర్ సి,జనవరి31(తెలుగుగళం)న్యూస్: ఖమ్మంజిల్లా సత్తుపల్లి పట్టణ పుర పోరులో బిఆర్ఎస్ పార్టీ(గులాబీ) బలపరిచిన 19 వ వార్డు సీపీఎం (ఎరుపు) అభ్యర్థిని పాకలపాటి లక్ష్మీ దళం ప్రచారంలో దూసుకెళ్తుంది.శనివారశీ నాటికి వార్డులో ప్రతి ఓటరును మూడుసార్లు ప్రత్యక్షంగా కలసి ఓటును సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు వేయాలని అభ్యర్థించారు. సుమారు 40 మంది ఇరు పార్టీల నేతలతో కాలినడకన గడప గడపకు వెళ్తూ ఓటర్లను అప్యాయంగా పలకరిస్తూ కరచాలనం చేస్తూ వార్డులో సమస్యలను అడిగి తెలుసుకుశీటున్నారు.ముమ్మర ప్రచారం చేస్తున్నారు.సమస్యల పరిష్కారం కోసం అవిశ్రాంతంగా కృషి చేస్తామని లక్ష్మీ వార్డు ప్రజలకు హామీ ఇచ్చారు.ప్రధానంగా వార్డులో ఉన్న సైడ్ డ్రైన్ ల నిర్మాణం,అంతర్గత రహదారుల నిర్మాణం,పెన్షన్లు,పక్కా ఇండ్లు,పట్టణ పేదలకు ఉపాధి హామీ అమలు తదితర అంశాలపై ప్రభుత్వంపై గళం విప్పుతానని ఆమె స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో: సీపీఎం సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు మోరంపూడి పాండురంగారావు, జాజిరి శ్రీనివాస్,పట్టణ కార్యదర్శి కొలికపోగు సర్వేశ్వరరావు,బిఆర్ఎస్ నాయకులు కంచర్ల నాగేశ్వరరావు,నాగార్జున వెంకటాచారి,పరిమి వెంకటేశ్వరరావు,కొత్తపల్లి నరసింహారావు,మోరంపూడి వెంకటేశ్వరరావు,రాగం సత్యనారాయణ,శ్రావణ్,సీపీఎం కార్యకర్తలు రావుల రాజబాబు,మల్లూరు చంద్రశేఖర్,పాకలపాటి ఝాన్సీ,మోరంపూడి వెంకటేశ్వరరావు,పాకలపాటి శ్రీను,మల్లికార్జునరావు,చప్పిడి భాస్కర్,రాయల రాణీ రుద్రమ్మదేవి, జాజిరి జ్యోతి,చీకటి అజిత తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

## సామాజిక ఉద్యమాల్లో కెవిపిఎస్ అగ్రగామి
## మహనీయుల చిత్ర పటాలతో కెవిపిఎస్ క్యాలండర్ ఆవిష్కరణ





తెలుగు గళం న్యూస్, ఖమ్మం / జనవరి 31, ఖమ్మం జిల్లా : మహనీయుల ఆదర్శాలను నేటితరం ఆచరించాలని, వారి ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) జిల్లా ఉపాధ్యక్షురాలు మాచర్ల భారతి, జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్ లు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక ఎన్నెస్పీ క్యాంపులోని మంచికంటి ఫంక్షన్ హాలులో సామాజిక ఉద్యమ మహనీయుల చిత్ర పటాలతో కూడిన కెవిపిఎస్ 2026 సంవత్సరం క్యాలెండర్ ను వారు ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ 28 ఏళ్ల సామాజిక ఉద్యమ ప్రస్థానంలో కెవిపిఎస్ తన ప్రత్యేకతను చాటుకుందని అగ్రగామిగా నిలిచి ఎన్నో విజయాలు సాధించిందని చెప్పారు. కుల వివక్ష అంటరానితనంపై ప్రభుత్వంతో పోరాడి చట్టాలు సాధించడంలో ముఖ్యమైన పాత్ర పోషించిందన్నారు. మహనీయుల అడుగుజాడల్లో నడుస్తుందన్నారు. కెవిపిఎస్ రాష్ట్రంలో అణగారిన వర్గాల పక్షాన నికరంగా నిలబడుతున్నటువంటి సంస్థగా పేరుగాంచిందన్నారు. కేవీపీఎస్ కార్యకర్తలు రాజీలేని పోరాటాలు నిర్మిస్తూ దళితుల పక్షపాత్రులుగా నిలుస్తున్నారని చెప్పారు. రాజ్యాంగం కల్పించిన అనేక హక్కులు దళితులకు ఇంకా దక్కాల్సి ఉందని చెప్పారు. కెవిపిఎస్ సంఘం సామాజిక ఉద్యమ ప్రస్థానంలో ఒక వేగుచుక్క లాగా నిలిచిందన్నారు. దేశంలో రాష్ట్రంలో నేటికీ దళితులు సామాజిక పీడన ఆర్థిక దోపిడిని అనుభవిస్తున్నారని, వారి విముక్తి కోసం జరిగే పోరాటాలలో కేవిపిఎస్ అగ్ర భాగాన నిలుస్తుందన్నారు. మహనీయుల చిత్రపటాలతో క్యాలెండర్ ను ముద్రించామని చెప్పారు. క్యాలెండర్ ముద్రణకు సహకరించిన శ్రేయోభి-లాషులందరికీ ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు ముత్తమాల ప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు పాపిట్ల సత్యనారాయణ, కొమ్ము శ్రీను, నకరికంటి చిరంజీవి, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ నవీన్ రెడ్డి, కెజికెఎస్ జిల్లా అధ్యక్షులు బోడపట్ల సుదర్శన్, టాప్రా జిల్లా అధ్యక్షులు టి. గోపీచంద్, నాయకులు జె వెంకన్న బాబు, కర్లకుంట నరేష్, పి. లత, సుభాష్, ఏ ఎం రెడ్డి, ఆరెంపుల ఉప్పలయ్య, వరకుమార్, ఉపేందర్, ఆంతోటి రవి కుమార్, ఎస్ రాజు, కొత్తూరు కృష్ణమూర్తి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# వివిధ శాఖల అధికారులతో ఘనంగా తెలుగుగళం కేలండర్ ఆవిష్కరణ"

- ప్రజలకు,పాలకులకు, అధికారులకు వారధి గళం: జె.మాణిక్ రావు (తహశీల్దార్,వేంసూరు)
- కార్మికుల సమస్యలకు అద్దం పట్టే పత్రిక:మహమ్మద్ అలీ(సత్తుపల్లి సహాయ కార్మికాధికారి)
- సామాన్యుల కోసం అధికారులను మేల్కొల్పే పత్రిక: దారెల్లి కావ్య (ఎంపీడీఓ,వేంసూరు)
- రైతాంగ సమస్యలను తెలిపే వారధి గళం:పచ్చల రాంమోహన్(మండల వ్యవసాయాధికారి,వేంసూరు)
- విద్యుత్ సమస్యలపై కలంతో గళమెత్తే పత్రిక:గొడ్డటి అంకారావు(వేంసూరు సెక్షన్ విద్యుత్ అసిస్టెంట్ ఇంజినీర్)

సత్తుపల్లి,ఆర్ సి,జనవరి31(తెలుగుగళం)న్యూస్: సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని వేంసూరు సత్తుపల్లి మండలాల్లో గల వివిధ శాఖల అధికారులతో తెలుగుగళం జాతీయ దినపత్రిక 2026 నూతన సంవత్సర కేలండర్ ను ఆర్సీ రిపోర్టర్ మల్లూరు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఘనంగా ఆవిష్కరించారు.ముందుగా వేంసూరు మండల తహశీల్దార్ జె.మాణిక్ రావు,నాయబ్ తహశీల్దార్ బంతిరాం,గిరిదావర్ ల చేతులమీదుగా తహశీల్దార్ కార్యాలయశీలోని తహశీల్దార్ ఛాంబర్ లో ఆవిష్కరణ చేశారు.అనంతరం జనవరి 26 న గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ తహశీల్దార్ గా ప్రశంసా పత్రాన్ని జిల్లా కలెక్టర్ అనుదీప్ చేతుల మీదుగా పొందిన మాణిక్ రావు కు పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువ కప్పి సత్కరించారు.మాణిక్ రావు మాట్లాడుతూ నిజాయతీగా ప్రజల కోసం పని చేసిన తనను జర్నలిస్టులు సత్కరించడం చాలా సంతోషంగా ఉందన్నారు.

ప్రజలకు,పాలకులకు,అధికారులకు మధ్య వారధిగా తెలుగుగళం జాతీయ తెలుగు దినపత్రిక పనిచేస్తుందని ఇంకా మున్ముందుకు సాగాలని ఆశిస్తున్నానని స్పష్టం చేశారు.అనంతరం సత్తుపల్లి డివిజన్ సహాయ కార్మికాధికారి మహమ్మద్ అలీ,జూనియర్ సహాయకులు శ్రీనివాస్ ల చేతులమీదుగా కార్మికశాఖ కార్యాలయంలో అధికారి ఛాంబర్ లో ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా అలీ మాట్లాడుతూ కార్మికుల సమస్యలపై అద్దం పట్టేలా వార్తలు ప్రచురిస్తూ కార్మికవర్గ పక్షపాతిగా గళం పని చేస్తుందన్నారు.అనంతరం వేంసూరు మండల ఎంపీడీఓ దారెల్లి కావ్య చేతుల మీదుగా తన ఛాంబర్ లో ఆవిష్కరణ చేశారు.ఆమెకు శాలువ కప్పి బొకేలు ఇచ్చి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా కావ్య మాట్లాడుతూ పల్లెల్లో సామాన్యులు పడుతున్న ఇబ్బందులను వార్తగా మరల్చి అధికారులను మేల్కొల్పే పత్రికగా గళం విరాజిల్లుతుందన్నారు.

అనంతరం వేంసూరు మండల వ్యవసాయశాఖాధికారి పచ్చల రాంమోహన్ చేతులమీదుగా వేంసూరు రైతువేదిక సమావేశ మందిరంలో ఆవిష్కరణ చేశారు.అనుక్షణం రైతాంగ సమస్యలను ప్రభుత్వానికి,అధికారులకు తెలిపే వారధిగా తెలుగుగళం పని చేస్తుందన్నారు.

అనంతరం వేంసూరు సెక్షన్ విద్యుత్ అసిస్టెంట్ ఇంజినీర్ కార్యాలయం ఎదుట అసిస్టెంట్ ఇంజినీర్ గొడ్డటి అంకారావు చేతులమీదుగా ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా గొడ్డటి మాట్లాడుతూ విద్యుత్ సమస్యలపై కలం రాతతో ప్రజలకోసం గళమెత్తే పత్రిక తెలుగుగళం తెలుగు జాతీయ దినపత్రిక పనిచేస్తుందన్నారు.

ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో:తెలంగాణ ఎక్స్ప్రెస్ తెలుగు దినపత్రిక ఆర్సీ రిపోర్టర్ నాళ్ల సత్యనారాయణ,తెలుగు క్రాంతి తెలుగు దినపత్రిక ఆర్సీ రిపోర్టర్ గోళ్ళమూడి కృష్ణ(జి.కె.) తదితరులు పాల్గొన్నారు.



తహశీల్దార్ మాణిక్ రావు కు పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువ కప్పి సత్కరించిన జర్నలిస్టులు



కేలండర్ ఆవిష్కరణ చేసిన వేంసూరు మండల తహశీల్దార్ జె మాణిక్ రావు



కేలండర్ ఆవిష్కరణ చేసిన వేంసూరు మండల ఎంపీడీఓ దారెల్లి కావ్య



కేలండర్ ఆవిష్కరణ చేసిన వేంసూరు మండల వ్యవసాయశాఖాధికారి పచ్చల రాంమోహన్



కేలండర్ ఆవిష్కరించిన సత్తుపల్లి సహాయ కార్మికాధికారి మహమ్మద్ అలీ



కేలండర్ ఆవిష్కరణ చేసిన వేంసూరు సెక్షన్ విద్యుత్ అసిస్టెంట్ ఇంజినీర్ గొడ్డటి అంకారావు

# అదృశ్యమైన కొడుకు ను వెతికి పెట్టాలని తల్లి రోదన"
## కేసు నమోదు చేసిన పోలీసులు"



సత్తుపల్లి,ఆర్ సి,జనవరి31(తెలుగుగళం)న్యూస్: శనివారం మద్యాహ్నం సమయంలో అదృశ్యమైన తన కొడుకును వెతికి పెట్టాలని ఓ తల్లి రోదించింది.సంఘటన సత్తుపల్లి ద్వారకాపురి కాలనీ రోడ్డు నెంబర్-6 లో నివాసం ఉండే వ్యక్తి కొలికపోగు కిషోర్, 30సం..లు, తన తల్లి మద్యాహ్నం సమయంలో ఇంటికి దగ్గరలో గల గుడికి వెళ్ళి వచ్చేసరికి ఇంట్లో ఉండే తన కుమారుడు కనిపించకుండా ఎటో వెళ్ళిపోయినాడని అతని తల్లి అయిన కొలికపోగు రాద వచ్చి సత్తుపల్లి పోలీసు స్టేషన్ నందు శనివారం ఫిర్యాదు ఇవ్వగా పోలీసులు కేసు నమోదు చేశారు.ఆచూకీ తెలిసిన వారు ఈ క్రింది ఫోన్ నెంబర్ లకు తెలపాలని పోలీస్ సీఐ తుమ్మల శ్రీహరి ఓ ప్రకటనలో స్పష్టం చేశారు.శ్రీహరి,ఇన్స్పెక్టర్ సత్తుపల్లి,ఫోన్ నెం.8712659167,పి.ప్రదీప్,ఎస్ఐ ఫోన్ నెం.8712572065, మరియు సత్తుపల్లి పోలీస్ స్టేషన్ నెం.8712659168.

# అంగన్వాడి కేంద్రంలో విషఆహారం తిని చిన్నారుల మృతి

## మరణించిన చిన్నారుల కుటుంబాలను పరామర్శించిన లైవ్ నిజ నిర్ధారణ కమిటీ





తెలుగు గళం న్యూస్ మహబూబాబాద్ జిల్లా: లంబాడీల ఐక్య వేదిక రాష్ట్ర ముఖ్య సమన్వయ కర్త జాదవ్ రమేష్ నాయక్ ఆధ్వర్యం లో డోర్నకల్ నియోజకవర్గ మరిపెడ మండలం గిరిపురం రెవెన్యూ గ్రామపంచాయతీ పరిధిలోని ఇటుకలగడ్డ తండా ను సందర్శించి మృతుల కుటుంబాలను పరామర్శించిన నిజ నిర్ధారణ కమిటీ సభ్యులు,లంబాడీల ఐక్య వేదిక అధ్వర్యంలో పిలుపు నిచ్చిన విధముగా వివిధ కుల సంఘాలు, బహుజన సంఘాలు, ప్రజా సంఘాల బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యం లో నిజ నిర్ధారణ కమిటీ పర్యటన చేసి నిజాలను బయటకు తీసింది అందులో భాగముగా క్రింది డిమాండ్ లను మీ ముందుకు ఉంచుతుంది.

లంబాడీల ఐక్య వేదిక నిజ నిర్ధారణ కమిటీ డిమాండ్స్: ఇటుకల గడ్డ తండా అంగన్వాడీ కేంద్రం లో విష ఆహారం తిని చనిపోయిన చైత్ర బాయి భూక్య & నిత్య శ్రీ భూక్యా చిన్నారులకు న్యాయం జరగాలి

మృతికి బాధ్యులు అయిన ఐసీడీస్ అధికారులు, ఆహార సరఫరా చేసిన వారి పై చర్యలు తీసుకోవాలి

మృతి చెంది 60 రోజులు గడుస్తున్న సదరు కుటుంబాలకు న్యాయం జరగాలే

గిరిజన ఎమ్మెల్యే డాక్టర్ రామ చంద్రు నాయక్ , ఎంపీ బలరాం నాయక్ లు మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసిరి అనసూయ న్యాయం చేయలేకపోతున్నందుకు బాధ్యతగా వారి పదవులకు రాజీనామా చేయాలి అన్నారు,న్యాయం జరగని యడల రాబోయే రోజుల్లో ఉద్యమాన్ని ఉదృతం చేస్తాము అని తెలియ చేశారు,అందులో భాగంగా త్వరలో మరిపెడ లో శాంతి యుత ధర్నా కార్యక్రమం నిర్వహిస్తాం అని తెలియ చేశారు.

# అంబటి ఇంటిపై టీడీపీ శ్రేణుల దాడి.. ఫర్నిచర్ ధ్వంసం



ఏపీ న్యూస్ , 31 జనవరి (తెలుగుగళం న్యూస్): గుంటూరు నవభారతనగర్‌లోని వైసీపీ మాజీ మంత్రి అంబటి రాంబాబు పై ఇంటిపై టీడీపీ శ్రేణులు దాడులు చేశారు. ఇంటిలోని ఫర్నిచర్‌ను, కిటికీ అద్దాలను ధ్వంసం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి పై అసభ్య పదజాలంతో దూషించడంతో అంబటిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఇంటిని నలువైపులా నుంచి ముట్టడించారు.

24 గంటల్లో అంబటి వెంటనే క్షమాపణ చెప్పాలని గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవం ఆధ్వర్యంలో మహిళా కార్యకర్తలు డిమాండ్ చేశారు. చంద్రబాబు అంతు చూస్తానని అంబటి హెచ్చరించడంతో జిల్లాలో ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది.

తిరుమల లడ్డూలో జంతువుల కొవ్వు కలిపారని చేసిన ఆరోపణపై విచారణ జరిపిన సీబీఐ అలాంటిదేమీ లేదని తేల్చి చెప్పింది. దీంతో తిరుమల లడ్డూపై చేసిన ఆరోపణలు ఖండిస్తూ వైసీపీ శనివారం రాష్ట్రవ్యాప్తంగా వేంకటేశ్వరస్వామి ఆలయాల వద్ద పాప ప్రక్షాళన కార్యక్రమాన్ని నిర్వహించింది .

గుంటూరులో పోటాపోటిగా తిరుమల లడ్డూపై పోస్టర్లు వేశారు. టీడీపీ శ్రేణులు వేసిన ఫ్లెక్సీని తొలగిస్తానని సవాలు విసరడంతో పాటు చంద్రబాబుపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ కార్యక్రమానికి అంబటి రాంబాబు గుంటూరులోని గోరంట్లకు కారులో వెళ్తుండగా మార్గమధ్యలో టీడీపీ శ్రేణులు అడ్డుకున్నారు. ఒకరిద్దరూ టీడీపీ శ్రేణులు కారుపై చేతితో బాదారు. పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేసినా దాడి యత్నాన్ని ఆపలేకపోయారు.

చివరకు పోలీసు బందోబస్తు మధ్య అంబటిని అక్కడి నుంచి బలవంతంగా పంపించి వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు మూకలు రాష్ట్రంలో అరచకాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. కాగా సీఎంపై అంబటి వ్యాఖ్యలను నిరసిస్తూ గుంటూరు జిల్లా ఎస్పీకి టీడీపీ నాయకులు ఫిర్యాదు చేశారు.

# పాకిస్తాన్ తో రీప్లేస్మెంట్ కి ఉగాండా సిద్ధం



స్పోర్ట్స్ న్యూస్ , 31 జనవరి (తెలుగుగళం న్యూస్): టీ20 వరల్డ్ కప్‌కు సంబంధించి మరో వార్త తెర మీదికి వచ్చింది. భద్రతా సమస్యలు, రాజకీయ ఉద్రిక్తతలు కారణాలుగా చూపిస్తూ.. వరల్డ్ కప్ లో పాక్ జట్టు పాల్గొనడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కాగా పాక్ జట్టు స్థానంలో ఉగాండా జట్టు రీప్లేస్‌మెంట్‌గా సిద్ధంగా ఉందని అంతర్జాతీయ క్రికెట్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఇప్పటికే ఐసీసీ అర్హత పొందిన జట్ల జాబితాలో ఉన్న ఉగాండా, అవసరం వస్తే వెంటనే టోర్నీలో పాల్గొనేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకుంటోంది. ఇటీవల జరిగిన ఆఫ్రికా క్వాలిఫయర్స్‌లో అద్భుత ప్రదర్శన చేసి తొలిసారిగా టీ20 వరల్డ్ కప్‌కు అర్హత సాధించిన ఉగాండా జట్టు.. యంగ్ ప్లేయర్లు, వేగవంతమైన బౌలింగ్, అగ్రెసివ్ బ్యాటింగ్‌తో క్రికెట్ ప్రపంచ దృష్టిని ఆకర్షించింది. ఐసీసీ నిబంధనల ప్రకారం, ఏదైనా జట్టు చివరి నిమిషంలో తప్పుకుంటే, అర్హత జాబితాలో ఉన్న తదుపరి జట్టును తీసుకునే అవకాశం ఉంటుంది. ఈ నేపథ్యంలో ఉగాండా పేరు ముందుకు రావడం విశేషంగా మారింది. అయితే ఇప్పటివరకు పాకిస్తాన్ ఆడటం లేదని ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. ఐసీసీ పరిస్థితిని జాగ్రత్తగా పరిశీలిస్తోంది. ఒకవేళ పాకిస్తాన్ పాల్గొనలేని పరిస్థితి వస్తే, ఉగాండా వరల్డ్ కప్‌లో అడుగుపెట్టడం ఆ దేశ క్రికెట్ చరిత్రలోనే అతిపెద్ద ఘట్టంగా నిలవనుంది. క్రికెట్ అభిమానులు ఈ పరిణామాన్ని ఆసక్తిగా గమనిస్తున్నారు. మరోవైపు పాక్ ఈ టోర్నమెంటు నుంచి తప్పుకుంటే తమకు స్థానం ఇవ్వాలని ఐస్ లాండ్ కూడా ఐసీసీని కోరింది.

## టీ20 వరల్డ్‌కప్ 2026కు ఆస్ట్రేలియా జట్టు ప్రకటన..

# టీం నుంచి ప్యాట్ కమిన్స్ ఔట్!



స్పోర్ట్స్ న్యూస్ , 31 జనవరి (తెలుగుగళం న్యూస్): : ఫిబ్రవరి 7వ తేదీన ప్రారంభం కానున్న ఐసీసీ టీ20 వరల్డ్‌కప్ 2026 కోసం క్రికెట్ ఆస్ట్రేలియా తుది 15 మంది జట్టును అధికారికంగా ప్రకటించింది. ఈ ప్రతిష్ఠాత్మక టోర్నీ భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యం ఇవ్వనుంది. ఇప్పటికే ప్రొవిజనల్ స్క్వాడ్‌ను ప్రకటించిన ఆస్ట్రేలియా తాజాగా తుది జట్టును వెల్లడించింది. ఈ జట్టులో అత్యంత కీలక పరిణామం చోటు చేసుకుంది. ఆసీస్ ఫాస్ట్ బౌలర్ ప్యాట్ కమిన్స్ గాయం కారణంగా వరల్డ్‌కప్‌కు దూరమయ్యాడు. వెన్నెముక గాయంతో బాధపడుతున్న కమిన్స్ స్థానంలో బెన్ ద్వార్షుయిస్‌ను ప్లేయింగ్ ఎలెవన్ లోకి తీసుకున్నారు.

షార్ట్, స్మిత్ ఔట్:

ప్రొవిజనల్ స్క్వాడ్‌లో చోటు దక్కించుకున్న మ్యాట్ షార్ట్‌ను తుది జట్టు నుంచి తప్పించారు. అతని స్థానంలో మ్యాట్ రేన్‌షాను ఎంపిక చేశారు. మరోవైపు అనుభవజ్ఞుడు స్టీవ్ స్మిత్‌కు ఈసారి వరల్డ్‌కప్ జట్టులో చోటు దక్కలేదు, ఇది అభిమానులను ఆశ్చర్యానికి గురి చేసింది.

కెప్టెన్‌గా మార్ష్:

ఈ మెగా టోర్నమెంట్లో మిచెల్ మార్ష్ ఆస్ట్రేలియా జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. ఆల్‌రౌండర్లతో పాటు అనుభవజ్ఞులైన బౌలర్లు, పవర్ హిట్టర్లు జట్టులో ఉండడంతో ఆసీస్ మరోసారి టైటిల్ కోసం గట్టిగా పోటీ పడనుంది.

ఆస్ట్రేలియా జట్టు:

మిచెల్ మార్ష్ (కెప్టెన్), జేవియర్ బార్ట్లెట్, కూపర్ కానొల్లి, టిమ్ డేవిడ్, బెన్ ద్వార్షుయిస్, క్యామరూన్ గ్రీన్, నాథన్ ఎల్లిస్, జోష్ హేజిల్‌వుడ్, ట్రావిస్ హెడ్, జోష్ ఇంగ్లిస్, మ్యాట్ కూనెమన్, గ్లెన్ మ్యాక్స్‌వెల్, మ్యాట్ రేన్‌షా, మార్కస్ స్టొయినిస్, ఆడమ్ జాంపా.

# టీ20 వరల్డ్‌కప్‌కు అంపైర్ల టీమ్ రెడీ..

# భారత్- పాక్ మ్యాచ్‌కి మళ్లీ ఆ ఇద్దరే!




స్పోర్ట్స్ న్యూస్ , 31 జనవరి (తెలుగుగళం న్యూస్): : ఫిబ్రవరి 7వ తేదీ నుంచి ప్రారంభం కానున్న ఐసీసీ పురుషుల టీ20 ప్రపంచకప్ 2026 గ్రూప్ దశ మ్యాచ్‌లకు సంబంధించిన అంపైర్ల జాబితాను ఐసీసీ అధికారికంగా ప్రకటించింది. ఫిబ్రవరి 7 నుంచి ఫిబ్రవరి 20వ తేదీ వరకు జరిగే గ్రూప్ దశ మ్యాచ్‌లకు మొత్తం 24 మంది ఆన్‌ఫీల్డ్ అంపైర్లు, ఆరుగురు మ్యాచ్ రిఫరీలు విధులు నిర్వర్తించనున్నారు. ఈ టోర్నీలో అందరి దృష్టిని ఆకర్షించే భారత్–పాకిస్థాన్ మ్యాచ్‌కు అనుభవజ్ఞులైన రిచర్డ్ ఇల్లింగ్‌వర్త్, కుమార్ ధర్మసేనలను ఆన్‌ఫీల్డ్ అంపైర్లుగా నియమించారు. కీలక మ్యాచ్‌లను నిర్వహించిన అనుభవం ఉన్న ఈ ఇద్దరి నియామకం క్రికెట్ అభిమానుల్లో ఆసక్తిని పెంచింది.

ప్రారంభ మ్యాచ్‌కు ధర్మసేన, వేన్ నైట్స్: టోర్నీ ప్రారంభ మ్యాచ్‌లో పాకిస్థాన్– నెదర్లాండ్స్ జట్లు తలపడనున్నాయి. ఈ మ్యాచ్ కొలంబోలోని సిన్హలీస్ స్పోర్ట్స్ క్లబ్ మైదానంలో జరుగనుంది. ఈ మ్యాచ్‌కు కుమార్ ధర్మసేన, వేన్ నైట్స్ ఆన్‌ఫీల్డ్ అంపైర్లుగా వ్యవహరించనున్నారు. వేన్ నైట్స్‌కు ఇది తన తొలి టీ20 ప్రపంచకప్ అనుభవం కాగా, ఈ మ్యాచ్ అతనికి 50వ టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌గా కానుంది. మరోవైపు ధర్మసేన టీ20 ప్రపంచకప్‌లలో విశేష అనుభవం కలిగిన అంపైర్. ఇప్పటివరకు 37 టీ20 ప్రపంచకప్ మ్యాచ్‌లకు అంపైర్‌గా వ్యవహరించాడు. 2016, 2022 ఫైనల్స్‌కూ సైతం విధులు నిర్వర్తించారు.

భారత్– అమెరికా మ్యాచ్‌కు అంపైర్లు: అయితే, టోర్నీ ప్రారంభ రోజునే భారత్ మ్యాచ్ అభిమానులను ఆకట్టుకోనుంది. ముంబైలోని వాంఖడే స్టేడియంలో సాయంత్రం 7 గంటలకు జరిగే భారత్– అమెరికా మ్యాచ్‌కు పాల్ రీఫెల్, రాడ్ టక్కర్ ఆన్‌ఫీల్డ్ అంపైర్లుగా నియమితులయ్యారు. అదే రోజు మధ్యాహ్నం 3 గంటలకు కోల్కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో వెస్టిండీస్– స్కాట్లాండ్ మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్‌కు నితిన్ మీనన్, సామ్ నోగాజ్స్కీ అంపైర్లుగా వ్యవహరిస్తారు. నితిన్ మీనన్ ఇటీవల టీ20 ప్రపంచకప్ 2024 సెమీఫైనల్‌కు అంపైర్‌గా పని చేశారు. నోగాజ్స్కీ కూడా గత ప్రపంచకప్‌లో నాలుగు మ్యాచ్‌లకు, అందులో భారత్– అమెరికా మ్యాచ్‌కు కూడా విధులు నిర్వర్తించారు. ఇక, సూపర్–8 దశతో పాటు నాకౌట్ మ్యాచ్‌లకు సంబంధించిన అంపైర్లు, రిఫరీల జాబితాను తరువాత ప్రకటిస్తామని ఐసీసీ వెల్లడించింది.

టీ20 ప్రపంచకప్ 2026 మ్యాచ్ అంపైర్లు వీళ్లు:

మ్యాచ్ రిఫరీలు: డీన్ కోస్కర్, డేవిడ్ గిల్బర్ట్, రంజన్ మడుగల్లే, ఆండ్రూ పైక్రాఫ్ట్, రిచీ రిచర్డ్సన్, జవగల్ శ్రీనాథ్

అంపైర్లు: రోలాండ్ బ్లాక్, క్రిస్ బ్రౌన్, కుమార్ ధర్మసేన, క్రిస్ గాఫ్నీ, అడ్రియన్ హోల్డ్‌స్టాక్, రిచర్డ్ ఇల్లింగ్‌వర్త్, రిచర్డ్ కేటిల్‌బరో, వేన్ నైట్స్, డోనోవన్ కోచ్, జయరామన్ మదనగోపాల్, నితిన్ మీనన్, సామ్ నోగాజ్స్కీ, కేఎన్ఏ పద్మనాభన్, అల్లాహుద్దీన్ పాలేకర్, అహ్సన్ రాజా, లెస్లీ రీఫర్, పాల్ రీఫెల్, లాంగ్టన్ రుసెరే, షర్ఫుద్దౌల్లా ఇబ్నె షాహిద్, గాజీ సోహెల్, రాడ్ టక్కర్, అలెక్స్ వార్ఫ్, రవీంద్ర విమలసిరి, ఆసిఫ్ యాకూబ్..

# భారత్‌పై గెలవాలంటే అదృష్టం ఉండాలి : ఫిలిప్ సాల్ట్



స్పోర్ట్స్ న్యూస్ , 31 జనవరి (తెలుగుగళం న్యూస్): టీ20 ప్రపంచకప్–2026లో టీమిండియాపై గెలవాలంటే అదృష్టం ఉండాలని ఇంగ్లాండ్ బ్యాటర్ ఫిలిప్ సాల్ట్ చెప్పాడు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో సాల్ట్ మాట్లాడుతూ.. టీ20 ఫార్మాట్‌లో భారత జైత్రయాత్ర కొనసాగిస్తుందన్నాడు. టీ20 ప్రపంచకప్‌లో ఇండియాతో ముప్పు పొంచి ఉందన్నాడు.'టీమిండియాను ఓడించాలంటే ఎవరికైనా కాస్త అదృష్టం ఉండాలి. వరల్డ్ కప్‌లో ఆ టీమ్ చాలా బలమైనది.'అని వ్యాఖ్యానించాడు. అలాగే, అభిషేక్ శర్మపై ప్రశంసలు కురిపించాడు. 'అతను మొదటి బంతినే సిక్స్ కొట్టగలడు. అతని ఆట నాకు ఇష్టం. అభిషేక్ బ్యాటింగ్‌ను ఎంజాయ్ చేస్తా. నేను ఎప్పటికీ అతన్ని కాలేను. అతనెప్పుడూ నేను కాదు.'అని చెప్పుకొచ్చాడు.

# సినిమా న్యూస్

### ఓటీటీలోకి వచ్చేస్తున్న

## మన శంకర వరప్రసాద్ గారు



మెగాస్టార్ చిరంజీవి హీరోగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో వచ్చిన 'మన శంకర వరప్రసాద్‌గారు' చిత్రం సంకాంత్రి కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చి భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. కలెక్షన్ల విషయంలో కూడా భారీ కలెక్షన్లు రాబట్టింది. అలా ఇప్పటి వరకు రూ.350 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది.ఇక నయనతార హీరోయిన్‌గా నటించిన ఈ చిత్రంలో వెంకటేష్ కీ రోల్ ప్లే చేసింది. అయితే ఈ సినిమాకు నిర్మాత సాహు గారపాటితోపాటు మెగా డాటర్ సుస్మిత కొణిదెల నిర్మాతగా వ్యవహరించారు. ఈ క్రమంలో ఈ సినిమా ఓటీటీకి సంబంధించిన ఓ న్యూస్ నెట్టింట వైరల్ అవుతోంది. మన శంకర వరప్రసాద్ గారు మూవీ డిజిటల్, శాటిలైట్ రైట్స్‌ను జీ గ్రూప్ 50 కోట్ల రూపాయలు వెచ్చించి దక్కించుకున్నట్లుగా ట్రేడ్ పండితులు తెలిపారు.

థియేటర్‌లో రిలీజైన 4 వారాలకు ఓటీటీలో స్ట్రీమింగ్‌కు అందుబాటులోకి తీసుకురావాలనే ఒప్పందం మీద డీల్ కుదిరింది. దీని ప్రకారం ఫిబ్రవరి 11న మన శంకర వరప్రసాద్ గారు మూవీ జీ 5 ఓటీటీలో స్ట్రీమింగ్ కు రానుంది. మరి థియేటర్లలో బ్లాక్ బస్టర్ హిట్ సాధించిన ఈ మూవీ ఓటీటీ ఎలాంటి రెస్పాన్స్ తెచ్చుకుంటుందో చూడాల్సి ఉంది.

## కెరీర్ ఆరంభంలో చేదు అనుభవం

### ఐశ్వర్య రాజేష్

'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాతో బ్లాక్‌బస్టర్ అందుకున్న ఐశ్వర్య రాజేష్ ఇటీవల వరుస ఇంటర్వ్యూలతో మరోసారి వార్తల్లో నిలుస్తోంది. తన కెరీర్‌లో ఎదురైన సవాళ్లు, ఇండస్ట్రీలోని వాస్తవ పరిస్థితులపై ఆమె చాలా నిజాయితీగా మాట్లాడుతోంది. ఈ క్రమంలో కెరీర్ ప్రారంభ దశలో ఎదురైన ఓ చేదు అనుభవాన్ని ఆమె ఇటీవల ఒక పాడ్‌క్యాస్ట్‌లో వెల్లడించగా, అది సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఆమె చెప్పిన వివరాల ప్రకారం, నటిగా తొలి అడుగులు వేస్తున్న రోజుల్లో ఓ సినిమా ఆడిషన్‌కు వెళ్లినప్పుడు దర్శకుడు తనతో అనుచితంగా ప్రవర్తించాడట. పాత్ర పేరుతో తనను సెక్సీ దుస్తులు, నైట్ డ్రెస్సులో చూడాలంటూ మాట్లాడటంతో తీవ్ర అసహనం, కోపం కలిగిందని ఐశ్వర్య వెల్లడించింది.

అతడు పాత్ర గురించి కాదు, నా శరీరాన్ని చూడాలనే ఉద్దేశంతోనే అలా అడిగాడని అర్థమైంది. ఆ సమయంలో నాకు చాలా బాధ అనిపించింది. ఇలాంటి ప్రవర్తనతో అతడు ఇంకెంతమందిని వేధించాడో అని ఆలోచించడమే మరింత కలచివేసింది అని ఆమె చెప్పుకొచ్చింది. అయితే ఆ దర్శకుడి పేరు మాత్రం ఆమె వెల్లడించలేదు. తెలుగమ్మాయే అయినప్పటికీ తమిళ ఇండస్ట్రీలో ముందుగా గుర్తింపు తెచ్చుకుని, ఆ తర్వాత టాలీవుడ్‌లో అడుగుపెట్టింది ఐశ్వర్య రాజేష్. ఆమెకు సినిమాల నేపథ్యం ఉన్నా, దాన్ని ఆసరాగా చేసుకోకుండా తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపును సంపాదించుకోవడానికి కష్టపడింది. గ్లామర్ హీరోయిన్ ఇమేజ్‌కు దూరంగా ఉండి, బలమైన పాత్రలు, మహిళా ప్రధాన కథలతో తన నటనకు ప్రాధాన్యం ఇచ్చింది. 'కౌసల్య కృష్ణమూర్తి'తో తెలుగులో పరిచయమైన ఆమెకు ఆ తర్వాత 'వరల్డ్ ఫేమస్ లవర్', 'టక్ జగదీష్' వంటి అవకాశాలు వచ్చినా, అవి ఆశించిన స్థాయిలో సక్సెస్ ఇవ్వలేదు.

అయితే దర్శకుడు అనిల్ రావిపూడి తెరకెక్కించిన 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాతో ఐశ్వర్య రాజేష్ కెరీర్‌కు కొత్త మలుపు వచ్చింది. భాగ్యలక్ష్మి పాత్రలో ఆమె చేసిన గోదావరి యాస, కామెడీ టైమింగ్ ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంది. సీరియస్ పాత్రలకే పరిమితమైన ఆమె, ఈ సినిమాలో పూర్తిగా భిన్నంగా కనిపించి తనలో మరో కోణం ఉందని నిరూపించింది. సినిమా బ్లాక్‌బస్టర్ కావడంతో ఆమెకు తెలుగులో మరిన్ని అవకాశాలు వస్తాయని అందరూ భావించారు. మహిళల వస్త్రధారణపై జరుగుతున్న చర్చపై కూడా ఐశ్వర్య తన అభిప్రాయాన్ని వెల్లడించింది. ఎవరైనా తన దుస్తుల గురించి సలహా ఇస్తే, ఎదుటివారికి అసౌకర్యం కలగకూడదనే ఉద్దేశంతో ఆ మాటను గౌరవిస్తానని చెప్పింది. అయితే ఇతరుల దుస్తుల విషయంలో మాత్రం తాను ఎప్పుడూ జోక్యం చేసుకోనని స్పష్టం చేసింది. ప్రతి ఒక్కరికీ వారి ఇష్టం ఉంటుంది. ఎవరికి నచ్చిన దుస్తులు వాళ్లు వేసుకుంటారు" అని ఆమె వ్యాఖ్యానించింది.


## మన టైమ్ స్టార్ట్ అయింది

### 'ది రాజాసాబ్' స్ట్రీమింగ్




ఈ సంక్రాంతి కానుకగా థియేటర్లలోకి వచ్చిన సినిమాల్లో పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా, దర్శకుడు మారుతి తెరకెక్కించిన హారర్‌ఫాంటసీ మూవీ 'ది రాజా సాబ్' కూడా ఒకటి. సంక్రాంతి రేస్‌ను ముందుగా ప్రారంభించిన ఈ చిత్రం.. భారీ అంచనాలు క్రియేట్ చేసినప్పటికీ, థియేటర్లలో మాత్రం ప్రేక్షకులను ఆశించిన స్థాయిలో మెప్పించలేకపోయింది. బాక్సాఫీసు వద్ద డిజాస్టర్ టాక్‌ను సొంతం చేసుకుంది. ఈ సినిమా నెలరోజులకే డిజిటల్ స్ట్రీమింగ్‌కు సిద్ధమైంది. ఇప్పటికే ఓటీటీ విడుదలపై పలు వార్తలు వైరల్ అయిన సంగతి తెలిసిందే. తాజాగా.. ఆ వార్తలకు చెక్ పెడుతూ అధికారిక ప్రకటన విడుదల చేసింది ప్రముఖ ఓటీటీ సంస్థ జియో హాట్‌స్టార్. ఈ సినిమా ఫిబ్రవరి 6 నుంచి స్ట్రీమింగ్‌కు అందుబాటులోకి రానున్నట్లు వెల్లడించింది.

మన టైమ్ స్టార్ట్ అయింది..భారతదేశపు అతిపెద్ద సూపర్ స్టార్ మాయాజాలంలో మునిగిపోవడానికి సిద్ధంగా ఉండండి" అనే క్యాప్షన్ జత చేశారు. అయితే ఇక్కడ ఓ ఆసక్తికర విషయం ఏమిటంటే.. ఈ మూవీ కేవలం తెలుగు, తమిళ్, కన్నడ, మలయాళ భాషల్లో మాత్రమే స్ట్రీమింగ్ చేయనున్నట్లు సమాచారం. హిందీ వెర్షన్‌పై మాత్రం క్లారిటీ రావాల్సి ఉంది. ఈ చిత్రానికి ప్రముఖ సంగీత దర్శకుడు థమన్ సంగీతం అందించగా.. మాళవిక మోహనన్, రిద్ధి కుమార్, నిధి అగర్వాల్ హీరోయిన్లుగా నటించారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై ఈ సినిమాను నిర్మించారు. థియేటర్లలో ఆశించిన ఫలితం దక్కని ఈ సినిమా.. ఓటీటీలో అయినా ప్రేక్షకులను ఎంతవరకు ఆకట్టుకుంటుందో చూడాలి.



## జులై బరిలోకి చిరంజీవి





'మన శంకరవరప్రసాద్‌గారు' సినిమాతో ఈ సంక్రాంతికి బ్లాక్ బస్టర్ అందుకున్నాడు అగ్ర కథానాయకుడు చిరంజీవి. ఇప్పటివరకు ఈ చిత్రం రూ.360 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. అయితే ఈ భారీ విజయంతో ఫుల్ జోష్‌లో ఉన్న చిరు ఇప్పుడు తన తదుపరి సోషియో ఫాంటసీ యాక్షన్ థ్రిల్లర్ 'విశ్వంభర'ను వెండితెరపైకి తెచ్చేందుకు వేగంగా అడుగులు వేస్తున్నారు. వశిష్ఠ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని యూవీ క్రియేషన్స్ సంస్థ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది.

గతేడాదే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం వీఎఫ్ఎక్స్ పనుల వలన ఆలస్యం అవుతూ వస్తుంది. అయితే ప్రస్తుతం గ్రాఫిక్స్ పనులు తుది దశకు చేరుకోవడంతో, జూలై తొలి వారంలో ముఖ్యంగా జూలై 9 లేదా 10వ తేదీన సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని చిత్ర యూనిట్ సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. ఈ విషయంపై ఇటీవల జరిగిన విలేకర్ల సమావేశంలో చిరంజీవి కూడా సానుకూలంగా స్పందిస్తూ, జూలైలో సినిమా వచ్చే అవకాశముందని ధృవీకరించినట్లు తెలుస్తుంది. క్వాలిటీ విషయంలో ఎక్కడా రాజీ పడకూడదనే ఉద్దేశంతో మేకర్స్ సుమారు రూ.75 కోట్ల వరకు కేవలం గ్రాఫిక్స్ కోసమే ఖర్చు చేసినట్లు తెలుస్తోంది. ఈ చిత్రంలో త్రిష, ఆషికా రంగనాథ్ కథానాయికలుగా నటిస్తుండగా, ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణి సంగీతాన్ని అందిస్తున్నారు.

### చిరు మాటలపై

## తమ్మారెడ్డి బోల్డ్ కామెంట్స్



ఇటివల ఇండస్ట్రీలో 'కాస్టింగ్ కౌచ్' లేదని మెగాస్టార్ చిరంజీవి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారిన సంగతి తెలిసిందే. ఈ విషయంపై సీనియర్ నిర్మాత, దర్శకుడు తమ్మారెడ్డి భరద్వాజ స్పందిస్తూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇండస్ట్రీలో వేధింపులు లేవని కొట్టిపారేయలేమని ఆయన స్పష్టం చేశారు. అంతే కాదు ఒకప్పుడు జమీందారులు, రాజులు కేవలం అమ్మాయిలను అనుభవించడానికే సినిమాలు తీసేవారని, ఆ పరిస్థితి ఇప్పటికీ కొందరిలో కొనసాగుతోందని ఆయన కుండబద్దలు కొట్టారు.

ప్రస్తుతం ఏడాదికి 200 సినిమాలు వస్తున్నాయని, అందులో కొందరు ఎందుకు సినిమాలు తీస్తున్నారో వాళ్లకే తెలియదని.. కేవలం అమ్మాయిలను లోబర్చుకోవడానికే అలాంటి వారు ఇండస్ట్రీలోకి వస్తుంటారని తమ్మారెడ్డి విమర్శించారు. అయితే, సీరియస్‌గా సినిమాలు తీసే పెద్ద దర్శకులు, నటులు వీటికి దూరంగా ఉంటారని ఆయన అభిప్రాయపడ్డారు. గాయని చిన్మయి గురించి మాట్లాడుతూ.. ఆమె వేధింపులపై పోరాడితే నిషేధం విధించడం దారుణమని, ఆమెను చూసి మహిళలు స్ఫూర్తి పొందాలని సూచించారు. ఇండస్ట్రీలో వేధింపులు ఉన్న మాట వాస్తవమే అని, కానీ టాలెంట్ ఉంటే ఎవరూ తొక్కలేరని ఆయన పేర్కొన్నారు. ఎవరికైనా సమస్య వస్తే తాము అండగా ఉంటామని, అందరం కలిసి ఈ సమస్యను పరిష్కరించాలని ఆయన పిలుపునిచ్చారు.

Printed and Published by Rayaparthi Bhanuprasad on be half Of Telugu galam
H.No: 1-6, Thammadapally-G, Guduru, PO: Thammadapalli 506316 , Jangoan , Telangana State,
Published at VARSHA PRUDHVI PUBLICATIONS & PRINTER GRAPHICS 3-63, Thanedharpalle, Ghanpur Station Mandal, Thanedharpalle 506143 Warangal ,Telangana State,